అడల్ట్స్ ఓన్లీ కథ



# సిపాయీ...! ఓ సిపాయీ...!

''భారతి నిజంగా అదృష్ట వంతురాలే!''

''అవునే! బావగారు చాలా హేండ్సమ్‌గా ఉన్నారు కదా!''

''ఆ! మన భారతికేం? చక్కని చుక్క! పోలేదు గానీ..పోటీకి పోతే మిస్ యూనివర్స్ అయ్యేది!''

''నిజమే! కానీ...ఇప్పుడు మిసెస్ విజయ్ అయిపోయిం దిగా!''

''అందగాడు, ఆఫీసరూ.. అందులో వలచి వచ్చినవాడు.. భారతిదే ఏ విజయమైనా''

మల్లెలు, గులాబీల రాశుల మధ్య పండు సంపెంగ రాశిలా ఉన్న భారతి స్నేహితురాళ్ళ కామెంట్స్‌కు గర్వంగా మురిసిపోతూ ముసి ముసిగా నవ్వు తోంది.

''అవునా? అయితే రాత్రికి కూడా భారతిదే విజయమా?'' కొంటెగా ప్రశ్ని స్తున్న సంధ్య వేపు చిరుకోపంగా చూసింది భారతి.

''తూరుపు తెల తెల వారగానే, తలు పులు తెరిచీ తెరవగనే చెప్పాలమ్మా ముచ్చట్లు...శ్రీవారి ముచ్చట్లూ..'' వినీత రాగం తీసింది.

''చెప్పకపోతే?'' సునీల చిలిపిగా చూసింది.

''చెప్పకపోతే..నో ప్రాబ్లం! రేపు రాత్రికి దీనికంటే ముందు మనమే గదిలోకి వెళ్ళి పోయి మంచం కింద దాక్కోవడమే!'' అల్లరిగా నవ్వింది భాను.

''అంతేమరి!'' వంత పాటింది వినీత.

''చాల్లేండే! ఏమిటా మాటలు?'' నీలిమ కసిరింది.

''మరి మనకా ఎక్స్‌పీరియన్స్ తెలిసేదెలా? మన ఫ్రెండ్స్‌లో మొదట పెళ్ళయింది దీనికే! ఫస్ట్ నైటూ దీనికే..''

''ఛీ! పోవే..అల్లరి పిల్లా!'' భాను తలమీద చిన్నగా మొట్టింది భారతి.


అందరూ గల గల నవ్వుతుంటే భారతి సిగ్గుతో ముడుచుకుపోయింది.

''నేనసలే టెన్షన్‌తో చచ్చిపోతుంటే మీరేంటే..'' ఉడుక్కుంది.

''ఎంత తల్లీ! ఇంక కొన్ని గంటలే కదా! మీ ఎడ బాటుకు తెర తీసేస్తాం గానీ..ఈలోపు కాస్త రెస్ట్ తీసుకోమ్మా! మళ్ళీ..రాత్రంతా మా తమ్ముడు నిన్ను నిద్రపోనిస్తాడో..లేదో మరి!'' వదిన పరిహా సపు నవ్వుతో అందరూ శృతి కలిపారు..నిజమే నంటూ.

'ఊ! వీళ్ళది మరీ చోద్యం! రాత్రంతా ఏం చేస్తాం..నిద్రపోకుండా?'

భారతి పెదవులు చిరునవ్వుతో అందంగా



యం. ఆర్. అరుణకుమారి

## ఆంధ్రభూమి దిన పత్రిక ఉగాది పోటీలో ఎంపికైన కథ

విచ్చుకొన్నాయి. కన్నులు అరమోడ్పులైతే.. మధురోహలతో మనసు సుందర పల్లకీలో ఊరేగుతోంది.

★ ★ ★

''నను పాలింపగ నడచి వచ్చితివో..నా ప్రాణ సఖీ!''

మంచం పందిరి నుండి వేలాడుతున్న మల్లెపూల సరాలు! తెల్లటి పక్కపై కళాత్మకంగా అమర్చిన మల్లెలు..మధ్య మధ్య గుండె ఆకారంలో గులాబీలు...ఎక్కడ నలుగుతాయోనన్నట్లు మంచం చివర అలవోకగా కూర్చున్న విజయ్ లేచి వచ్చాడు దగ్గరకు. సిగ్గు! తత్తరపాటుతో తల వంగి పోతూంటే ఓరగా చూసింది. తెల్లటి లాల్చీ పైజమాలో అతని స్ఫురద్రూపం మరింత అందంగా ఉంది.

''విశాలాక్షీ! ఓర జూపుల జూచెద వేల? నీదు నిండుమూపు నే గోరి వేచితి కాంతు వేమిటే అరకంట తుదకు?'' చెయ్యి పట్టుకోబోతే దూరం జరిగింది.

''నే నీకు వేరా? కనికరించి నా కరము బట్టు ప్రేమ ముప్పిరిగను ఈవేళ'' నవ్వుతూ చెయ్యందుకున్నాడు. ఒళ్ళు ఝల్లుమంది కరస్పర్శతో.

''మాటాడవేమి మాధుర్య పూర్ణాధర! నీ మధుర పలుకుల విన నాసకొనియున్నాను. మనసారగ, వీనుల విందుగ! ఏల నీ దయరాదు! పరాకు సేయ సమయముగాదు'' తన బలమైన చేతి వేళ్ళతో ఆమె నాజూకు వేళ్ళను పెనవేసి మంచం దాకా నడిపించాడు. ''పట్టి విడువరాదు. నా చేయి పట్టి విడవరాదం''టూ.

ఏమిటితడు? పాటలు మాట్లాడుతున్నాడా? మాటలు పాడుతున్నాడా? ఒకింత విస్మయంగా అనుకొంటూ పాలగ్లాసు చాపింది అతని ముందుకు.

''నా మది తల్లడిల్లుచుండ నీకిది మేర కాదు'' కినుకగా అన్నాడు పాలగ్లాసు తీసి పక్కన టీపాయ్ మీద పెట్టేస్తూ.

''ఏమిటో?'' ఆశ్చర్యం రెప రెపలాడింది భారతి కళ్ళల్లో.

''ఎంత ముద్దో! ఎంత సొగసో! ఎవరి వల్ల వర్ణింప దగునే!'' ఆమె నఖశిఖ పర్యంతమూ కాంక్షగా చూస్తూ మత్తుగా అన్నాడు. ''ఆనంద సాగర మీదని దేహము భూమి భారము. నీవు సౌందర్య రాజ్ఞివి. నేను ప్రణయ భిక్షుకుణ్ణి. నన్ను హింసించుట న్యాయమా?'' చూపుడు వేలుతో ఆమె చుబుకాన్ని పైకెత్తుతూ ప్రశ్నించాడు. ''పూలు, పండ్లు, అమృతవాగులు, కొండలు, కోనలు, కొలనులు, మైదానాలు నిండిన ఈ ఉద్యానవనాలు ప్రాణం పోయేంత పని చేస్తున్నాయే! అయినా..కత్తి చేత లేక కదనమ్ము జరిపెడి ఇంతి కెవడసువు తీయకుండు!'' విజయ్ ఆమెను మంచం మీద కూర్చోబెట్టి..రెండు చేతులూ ఆమె చుట్టూ పెనవేసి బలంగా అదుముకున్నాడు. ''ఎందుకు కౌగిలింతు? నిన్నేమని వర్ణింతు?'' మోహపారవశ్యం గొంతులో పారుతున్న జీర!

తొలి పురుష స్పర్శ ఇష్టంగా ఉంది. హాయిగా ఉంది. బిడియంగా ఉన్నా...అప్రయత్నంగా ఆమె చేతులూ అతని మెడ నల్లుకొన్నాయి పూలదండలా!

మల్లెలు చుట్టిన జడను పక్కకు తీసి మెడ మీద చిన్నగా ముద్దుపెట్టుకున్నాడు. షాకు కొట్టినట్లు ఒళ్ళంతా జలదరింత.

''ఒక్క ముద్దుకే ముడుచుకుపోతే ఎలా ముగ్ధ మోహనాంగీ? ఎన్ని వేల ముద్దులివ్వాలో.. సౌందర్య ఖనులు...ఈ దీర్ఘ నీలవేణుల నుండి...నక్షత్రాల్లా మెరిసే..కాలిగోటి దాకా! పోనీ..నాకొక్కటివ్వవా..నా రాణీ!''! చిన్నపిల్లాడు గారంగా అడిగినట్లు అడిగాడు విజయ్ తన బుగ్గను ఆమె పెదవులకు ఆనించబోతే..చప్పున తల తిప్పేసుకొంది సిగ్గుతో. నవ్వేశాడు విజయ్.

నడుము ముడతల్లో వేళ్ళ కితకితలు. సుతిమెత్తని మెలివేతలు. రోమాంచితమవుతున్న దేహాలు! దోసిలొగ్గుతున్న సరాగాల దాహాలు.


''ఎంతో కోమలాంగి..ఈ యింతి..చేజిక్కెను. చేత తాకినంత చిమిడిపోవు'' చూపులు ఆరాధనగా ఆపాదమస్తకమూ గ్రోలుతుంటే కౌగిలి బిగుసుకొంటోంది.

''మీరు..బాగా చదువుతారా.. సాహిత్యం?'' గొంతు పెగిలింది భారతికి.

''హు!'' నిట్టూర్చాడు విజయ్. ''ఎంత చదివినా, ఎంత నేర్చినా, ఎంత జూచిన ఎంత వారలైనా కాంత దాసులే కదా!'' చిలిపిగా చూశాడు.

భారతి పాలగ్లాసు తీయబోతుంటే వారింపుగా పట్టుకొన్నాడు.

''ఆహా! ఏ తావున నేర్చితిరో...ఈ శృంగార సల్లాపాలు? సిగ్గుతో మూగనైనాను గాని లేనిచో నేను మాటాడలేని



### స్పెషాలిటీ

ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న అశోక్ చిత్రం త్వరలో జనం ముందుకి రాబోతోంది. ఈమధ్యే ఆడియో విడుదల అయిన ఈ చిత్రం షూటింగ్ పూర్తిచేసుకుంది. సమీరారెడ్డి ఈ చిత్రానికి హీరోయిన్‌గా నటిస్తోంది. నరసింహుడు చిత్రంలో నటించి సక్సెస్ కాకపోయినా ఎన్టీఆర్ ఆమెతో మళ్లీ నటించడం చర్చనీయాంశం అయింది. దానికి తగ్గట్టుగా ఈమె ఎంతో అందంగా కూడా కన్పించనుందంటున్నారు. సమీరా రెడ్డి అందం ఈసారైనా వర్కవుట్ అవుతుందేమో చూడాలిమరి!

దేది?'' అనుకొంటూ భారతి కొంటె ప్రశ్న.

''ఓహ్! పగడాల పెదవిపై ముత్యాల మూటల మురిపాలు దొర్లనే! ఈ ఆనందం సైప నాకొక్క హృదయం చాలదు. ఒక పది ఇవ్వవైతేమి దేవ? అయినా నా విరహ వేదన నిన్ను చేరినంతనే మారిపోవునే మధురగానముగ''

''మీరు గాయకులు కూడానా? మీ గొంతు మెలోడియస్‌గా చాలా బావుంది''

''త్యాగరాజు కీర్తనల్లో భక్తి, గాలిబ్ గీతాల్లోకి రక్తి, నీతో అనురాగ జీవితమే నాకు ముక్తి'' సుతారంగా ఆమె బుగ్గ గిల్లుతూ కవ్వింపుగా చూశాడు. ''ఉ... మాట్లాడు. మాటల మెరుపులు మెరిపించు. నిన్ను చూడని, వినని బాధతో నా మనసెంత నలిగిందో ఇన్నాళ్ళూ! ఇహ నిన్ను బాసియర నిమిష మోర్వను ప్రియా!'' తమకంగా ఆమెను బిగియారా..గట్టిగా హత్తుకొన్నాడు.

''కడలి అలల కురులు నన్ను కప్పేయకుండా జడగా బంధించావేంటి?'' తల్లో మల్లెలు ఆఘ్రాణిస్తూ ప్రశ్నించాడు. ''నేను.. పెళ్ళిచూపులకు ముందుగా చెప్పకుండా ఒక్కడినే వచ్చాను కదా! ఆరోజు నువ్వు తలస్నానం చేసి..చిక్కు తీసుకుంటూ..ఓహ్! నా యెడద నీ కురుల ఉరులందు చిక్కుకొనెనే చెలియా!'' జడ చివరలు తన మొహానికి రాసుకుంటూ చెప్పాడు విజయ్. కరిమబ్బులు మధ్య చందమామలా..నీ ముద్దుగారు మోము జూడ..నిద్దుర నిరాకరించి..కలనైనా కన్పిస్తావేమోనని బలవంతంగా కనులుమూసుకొని ఓహ్! విన్నపాలు వినవలె వేన వేలు..''పాపిట, నుదురు సున్నితంగా ముద్దాడాడు రెండు చేతుల్లోకి ఆమె మొహాన్ని తీసుకొని అపురూపంగా చూస్తూ.

భారతి స్త్రీ హృదయం పరవశంతో మురిసిపోతోంది.

''విల్లులా వంగిన ఈ కనుబొమలు..మన్మథుని వింటిని గుర్తుతెస్తున్నది. భా..రతీ..నా రతీ!'' ఆమె కన్నులు సిగ్గుతో అరమోడ్పులయ్యాయి.

''తెరిస్తే తామర రేకులు..అరమూస్తే ఆల్చిప్పలు! చలించే కనుపాప మీనాల ఈ కనుదోయి ఏ స్వప్న సీమ కరుదెంచెనో!'' కళ్ళ మీద ముద్దులు పెట్టాడు.

సున్నితంగా కొరికాడు.

''ఓయ్!'' గమ్మత్తుగా ఉన్న భారతి కంఠం మత్తెక్కిస్తోంది.

''సంపెంగలు బరువని..ఈ కాలపు ఆడపిల్లలు పెట్టుకోరుగానీ...దాని అందం సువాసనా దానిదే!'' చూపుడు వేలితో ముక్కుపైన గీస్తూ పెదవులు తాకించాడు.

అతని ప్రతి చర్యా, ప్రతి మాటా, ప్రతి ముద్దూ ఆమె శరీర వీణలోని వలపుతీగల నరాలను శృతి చేస్తోంది. భయం స్థానే ఇష్టం, ప్రేమా నిండుతున్నాయి.

అలివిమాలిన మోహావేశం చుంబనాల వర్షం కురిపిస్తుంటే..మైకం క్రమ్మినట్లు తట్టుకోలేక...అప్రయత్నంగా అతన్ని తోసేసింది భారతి రొప్పుతూ.

''ఏంట్రా కన్నా! ఇంతవరకు నువ్వు నాకొక్క ముద్దు కూడా ఇవ్వలేదు. అంతలా ఆయాసపడిపోతున్నావూ! పోనీ..అమృతం తాగు అలసటలేకుండా..'' ఆమె గులాబి రెక్కల్లాంటి పెదవులు..అతని దొండపండు పెదవుల్లో ఇమిడి..!

''ఈ ముద్దు ఇంత మధురంగా ఉంటుందా?'' తొలిముద్దు పారవశ్యంలో కళ్ళు మూతలు పడ్డాయి. ఎవరి అధరామృతాన్ని ఎవరు ఎంతసేపు జుర్రుకొన్నారో ఎవరి కెరుక? మధువు గ్రోలి రాగిల్లిన వధువు మోము చూస్తూ వరుడి చూపులు వెచ్చనవుతున్నాయి. గడ్డం చివర చురుక్కుమంటే ఉలిక్కిపడింది భారతి.

''చాలా బావుందీ బుల్లి చుబుకం! కొరకాలన్పించింది. నొప్పి! పోన్లే! బుజ్జికదూ!'' కొరికొన చోట పెదవులతో రుద్ది..అలాగే కిందకు జారాడు.

''నీ మెడ ఎంత బావుందో ఒక్క ముడుతా, గీతా లేకుండా..ట్రాన్స్‌పెరెంట్‌గా-శంఖంతో కదూ పోలుస్తారు..'' మెడ వంపులో తల దాచుకొని భుజాల నునుపు చూస్తున్నాడు.

స్త్రీ, పురుష సమాగమమంటే కండరాల రాపిడితో నరాల ఒత్తిడి తీర్చుకోవటం కాదు. రెండు మనసుల కలనేత! రెండు ఆత్మలు ఒక్కటయ్యే ప్రేమకు పరాకాష్ఠ.

''అయ్యో వద్దు..'' పండు తమలపాకుల్లాంటి పాదాలనతను ముద్దిడబోతుంటే గాబరాగా లాగేసుకొంది భారతి.

★ ★ ★

హఠాత్తుగా మెలకువ! కళ్ళు తెరిస్తే తన చుట్టూ పడుకునే స్నేహితురాళ్ళ కిల కిలలు! విజయ్! విజయ్ ఏడీ? తనెక్కడుంది? అర్థం కాలేదు.

''ఏంటే..బావగారు కల్లో

## ఆకర్షణ

కొంతమంది తారలు ఏ పనిచేసినా చాలా పకడ్బందీగా చేస్తారు. సినిమాకి సంబంధించినవి పక్కన పెడితే ఇతర సేవాకార్యక్రమాల్లో ప్రముఖంగా పాల్గొంటే వారి ఆకర్షణకి తిరుగేలేకుండా చూ(చే)సుకుంటారు. ఇప్పుడు శిల్పా షెట్టి అలాగే చేస్తోంది. పీపుల్ ఎథికల్ ట్రీట్‌మెంట్ ఆన్ యానిమల్స్ (పెటా) కోసం ఆమె ఓ యాడ్‌లో నటించింది. సర్కస్‌లో ఉపయోగించే జంతువుల్ని ఫ్రీగా వదిలేయండి అని సందేశం ఇచ్చే ఈ యాడ్‌లో శిల్పా చాలా అందంగా కన్పించింది. తనకి అప్పజెప్పిన పనిలో ఆమె చాలా ఏకాగ్రత చూపించిందట.



కొచ్చి అల్లరి చేస్తున్నారా? వద్దంటూ కేకలేంటి?'' చిలిపి ఆరాలు.

ఓ! తనింతసేపు ఉన్నది విజయ్ కౌగిల్లో కాదా? కలలోనా? ఉ! మనసులోని మధురోహలే.. మధుర స్వప్నమయిందా? కలలోని ఆనందం ఇలలో యింకెంత మధురంగా ఉంటుందో! ఉంటే.. మాత్రం.. తను గట్టిగా అరిచిందా? సిగ్గుపడి పోయింది భారతి.

''కొంచెం దాచుకోవే రాత్రికి. లేకపోతే పాపం బావగారు భయపడ్తారేమో!'' భామ కన్నుగీటింది.

''ఏయ్! నిన్ను... తంతాను'' చిరుకోపంగా చూసింది భారతి లేచి బాత్రూం వేపు నడుస్తూ.

''నన్నా! నీకేం తల్లి పెళ్ళయిపోయింది. నాకు పెళ్ళి కావద్దా? పి. హెచ్.డి అయితే ఎవడో ఒకడు వస్తాడుగానీ.. పి. హెచ్. (ఫిజికల్లీ హెండీకేప్) అయితే ఎవడు చేసుకుంటాడు? నీకంతగా తన్నాలనుంటే.. రాత్రి మీ ఆయన్ను తన్ను''

''నమస్కారం. చాలా మంచి విషయం చెప్పావ్'' రెండు చేతులూ జోడించింది.

''ఇంకో మంచి విషయం.. బాత్రూం హౌస్ ఫుల్. నీలిమ ఉంది లోపల''

''ఓ!'' బయట ఉన్న బాత్రూం కేసి నడిచింది బద్ధకంగా.

''టెలిగ్రామండీ! విజయ్‌గారికి!'' మెసెంజర్ నిలబడ్డాడు గేటు దగ్గర.

అతను మేడమీద.. మేల్కొనే ఉన్నాడో.... నిద్రపోతున్నాడో.. పిలవనంపాలా! తీసేసుకొంటే పోలా! పొద్దుట్నుంచీ గ్రీటింగ్ టెలిగ్రాంలు వస్తూనే ఉన్నాయి. సంతకం పెట్టి తీసుకోండి. విజయ్‌కు చాలామంది ఫ్రెండ్స్ ఉన్నారు. అసలు తమ పెళ్ళి.. మళ్ళీ మంచి ముహూర్తాలు లేవని... అతనికి శెలవు దొరకదని... హడావిడిగా.. అతి తక్కువ వ్యవధిలో.. జరిగింది. లీవు దొరకనివారు, దూరం నుండి రావల్సిన వారు, పెళ్ళికి రాలేక టెలిగ్రాంల వర్షం కురిపిస్తున్నారు. వాటిని చూస్తూ తనకు చూపిస్తూ విజయ్ ఒకింత టెన్షన్ ఫీలవుతున్నాడు.

అతను చేసిన పెళ్ళి వాయిదా సూచనను పెద్దలెవరూ ఒప్పుకోలేదు. విధాత రాత తప్పించ ఎవరి తరం? ఎవరి నుదుట ఏమి రాసి పెట్టి ఉందో.. అది జరగక తప్పదు. మనం అనుకొన్నామని అన్నీ జరుగుతాయా? అనుకోలేదని ఆగుతాయా? అసలేం జరిగినా 'మన మంచికే' అనుకోవటమేగా మనిషి పని.

''భారతీ! ఏమిటక్కడ నుంచున్నావు? టెలిగ్రామా? ఎవరికి?''

వదిన మాటలకు ఉలిక్కిపడి ఈ లోకంలోకి వచ్చింది భారతి. చేతిలోని టెలిగ్రాం మడత పెట్టేస్తూ ఒకింత కంగారుగా చెప్పింది. ''నాకు.. నాకే! గ్రీటింగ్స్.. ఫ్రెండ్ పంపింది''

''సర్లే! రా! రా! స్నానం చేద్దూగానీ.. పూల జడ వెయ్యాలి.. అమ్మాయిగార్ని అలంకరించాలి...'' వదిన నవ్వుతూ చేయి పట్టి లాక్కుపోయింది లోపలకి.

తలంతా దిమ్మెక్కిపోతోంది ఆలోచనలతో. స్నానం చేసినా తగ్గలేదు. పాల నురుగులాంటి తెల్ల చీర కట్టుకోక తప్పలేదు. నగలు, పూలజడ వేసుకోవటానికి ఇష్టపడలేదు.

''నగలు సరే! ఒప్పుకొన్నాం.. అడ్డని! గుచ్చుకుంటాయని! పూలు లేకపోతే ఎలాగేబాబూ!'' స్నేహితురాళ్ళు పరిహాసమాడుతూ బలవంతంగా జడ పొడుగునా మల్లెపూలు చుట్టి, తలనిండా తురిమారు.

వధూవరులిద్దరినీ కూర్చోబెట్టి పెద్దలంతా నలుగుపెట్టి ఆశీర్వదించారు పిల్లా పాపలతో కలకాలమూ సుఖంగా ఉండమంటూ.

''సింగినాదం జీలకర్ర! పిల్లా పాపలైపోయాక.. ఇంకా ఏం సుఖం? ఇద్దరూ కొన్నేళ్లు హాయిగా ఎంజాయ్ చేయండి'' భాను భారతి చెవి దగ్గర గుసగుసలాడుతుంటే విజయ్ గుంభనంగా నవ్వుకొన్నాడు.

''ఏయ్! పానకంలో పుడకలా నువ్వేంటి వాళ్ళిద్దరి మధ్యా?'' వినీత భానును వెనక్కి లాగింది.

'పానకంలో పుడకలా!' ఉలిక్కిపడింది భారతి. పానకంలా మధురాతి మధురంగా తాము ఆస్వాదించబోయే దాంపత్య జీవన తొలిరోజుల్లో.. పుడక...గుండెల మధ్య చెమటతో తడిసిపోతూన్న టెలిగ్రాం.. బరువుగా.. మోయలేనంత! పుడకను నిర్లక్ష్యం చేసి పానకం తాగగలదా! అసలు నిర్లక్ష్యం చెయ్యగలదా? అలా చేస్తే.. విజయ్ తన నసహ్యించుకోడా? తను.. తను.. 'శయనేషు రంభ'గా ఉత్సాహపడవలసిన సమయమా? 'కరేణు మంత్రి'గా అతని కర్తవ్యపాలనకు సహకరించాల్సిన సంక్లిష్ట పరిస్థితి కదా! స్వార్థం తలలు నరికి త్యాగమనే కోట గుమ్మానికి కట్టాల్సిన ఉద్రిక్తతలో మోహావేశమా ''ఏయ్ భారతీ! బంతందుకోవే! ఒక్కటీ క్యాచ్ చెయ్యటం లేదు నువ్వు. ఏమైందే నీకు! ఓడిపోతామే!'' భాను చిన్నపిల్లలా కేరింతలు కొడుతోంది. 'ఓడిపోతాం' చర్నాకోలతో చెళ్ళున చరచినట్లయింది భారతికి. అవును. బాంబులు పట్టుకొని యుద్ధరంగాన శత్రువులతో పోరాడవలసిన వాళ్ళు.. పూబంతులుబట్టి.. ఇంతులతో.. మదనరంగాన మైమరచిపోతే.. ఓడిపోమా మరి?

''లేదు. లేదు. గెలుపెప్పుడూ మనదే!'' హఠాత్తుగా లేచి గట్టిగా అరుస్తున్నట్లు అంటున్న భారతి వేపు అందరూ బిత్తరపోయి చూశారు. కళ్ళల్లో నీళ్ళు, దిగకారుతున్న చెమటలు, ఉద్వేగంతో వణుకుతున్న శరీరం!

''ఏమిటి? ఏమైంది?'' అందరికన్నా ముందుగా తేరుకున్న విజయ్ చురుగ్గా చూస్తూ లేచి భారతి దగ్గరగా వచ్చాడు.

''మీ చేతిలో ఇప్పుడుండాల్సింది ఇది కాదు'' అతని చేతుల్లోని పూలబంతి తీసి విసిరికొట్టి టెలిగ్రాం కాగితాన్ని అందించింది.

టెలిగ్రాం చదివి తలెత్తి సూటిగా భారతి కళ్ళల్లోకి లోతుగా, సునిశితంగా ప్రశ్నిస్తున్నట్లు, పరిశోధిస్తున్నట్లూ.. చూశాడు విజయ్.

''సారీ! ఇదొచ్చి రెండు గంటలు... అంతే!'' ఆమె కళ్ళు అపరాధ భావంతో వాలిపోయాయి. కానీ.. ఈ రెండు గంటల్లో.. ఎంత మానసిక సంఘర్షణ, క్షోభ అనుభవించిందో, ఎర్రగా ఉబ్బిన కళ్ళు, పీక్కుపోయిన మొహమూ చెప్పకనే చెబుతున్నాయి. అలసట, నిద్రలేమి, సిగ్గు... అనుకొంటున్నాడు తానింకా. చెప్పలేక.. చెప్పకుండా ఉండలేక.. ఎంత నలిబిలి పడిందో! అసలిలాంటి పరిస్థితి వస్తుందేమోనన్న అనుమానం తోనే తాను పెళ్ళి వాయిదా వెయ్యమన్నాడు. సరిహద్దుల్లో ఉద్రిక్తతలు రోజు రోజుకూ పెచ్చరిల్లుతూ యుద్ధమేఘాలు క్రమ్ముకొంటుంటే.

''మీరు బయల్దేరండి వెంటనే. మీ విజయోత్సవంలో మన దాంపత్య జీవనం మరింత ఆనంద రసదాయకంగా మొదలవుతుంది. నాకా నమ్మకముంది.''

వేన వేల విషాదభరిత సందేహాలకు, ఆలోచనలకు, కన్నీళ్ళకు.. విశ్వాసమనే మట్టితో గోరీ కట్టి... స్థిర నిశ్చయంతో దృఢంగా అంటున్న భారతి వేపు అబ్బురంగా, అభినందనగా చూశాడు ఆర్మీ ఆఫీసర్ విజయ్.

☆

